ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 21.08.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రపంచం అంతరిక్షం గురించి ఆలోచించినప్పుడు , భారత్ వైపు చూసేలా ఒక సరికొత్త వాతావరణాన్ని సృష్టించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పేస్ స్టార్టప్ లకు పిలుపునిచ్చారు.

2. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సరిహద్దు భద్రతా సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని హోం మంత్రి అమిత్ షా తెలిపారు.

3. దేశంలో H1N1 ఇన్ఫ్లుయెంజా ప్రస్తుత పరిస్థితి సన్నద్ధతను కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా ఈరోజు సమీక్షించారు.

4. ప్రముఖ బహుభాషా నటి షావుకారు జానకి ఈరోజు చెన్నై లో మరణించారు.

**PM-CEO MEETING:**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు న్యూఢిల్లీలో ఇరవై స్పేస్ స్టార్టప్‌ల చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లు (CEOలు) వ్యవస్థాపకులతో ముచ్చటించారు. ఈ సమావేశంలో, ప్రజల జీవితాలను మెరుగుపరచడానికి అంతరిక్ష సాంకేతికతను మరింత విస్తృతంగా ఉపయోగించాలని ప్రధాని పిలుపునిచ్చారు. ప్రపంచం అంతరిక్షం గురించి ఆలోచించినప్పుడు భారత్ వైపు చూసేలా ఒక సరికొత్త వాతావరణాన్ని సృష్టించాలని సూచిస్తూ, దేశంలోని అంతరిక్ష రంగం ప్రపంచ స్థాయి ప్రతిభకు, కంపెనీలకు పెట్టుబడులకు ఒక ప్రధాన కేంద్రంగా మారుతుందని మోదీ పేర్కొన్నారు. అంతరిక్ష పరిశ్రమకు ఇతర సామాజిక అభివృద్ధి రంగాలకు మధ్య మరింత సహకారం ఉండాలని చెప్పిన ప్రధాని, యువతలో అంతరిక్షంపై జిజ్ఞాసను, ఆసక్తిని పెంపొందించడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌తో కలిసి పనిచేయాలని ప్రోత్సహించారు. ఒక కొత్త రంగంలోకి ధైర్యంగా అడుగుపెట్టి నాయకత్వం వహిస్తున్న అంతరిక్షరంగ ప్రముఖులను మోదీ అభినందించారు. ఈ రంగం చూపిన ఆత్మవిశ్వాసమే, ప్రైవేట్ భాగస్వామ్యం కోసం అంతరిక్ష రంగాన్ని తెరిచిన

సంకల్పాన్ని మరింత బలపరిచిందని ప్రధానమంత్రి అన్నారు. అంతరిక్ష రంగాన్ని ప్రైవేట్ భాగస్వామ్యానికి ప్రారంభించడం వల్ల ఎన్నో కొత్త అవకాశాలు సృష్టించబడ్డాయని ఈ సమావేశంలో సీఈఓలు ప్రశంసించారు. దేశంలోని ప్రైవేట్ స్పేస్ పరిశ్రమ సాధిస్తున్న వేగవంతమైన పురోగతి సాధిస్తోందని అంటూ ఆ రంగ భవిష్యత్తు కోసం తమ దృక్పథాన్ని పంచుకున్నారు. స్కైరూట్ ఏరోస్పేస్, అగ్నికుల్ కాస్మోస్, పిక్సెల్, ధృవ స్పేస్, గెలాక్సీ, పియర్ సైట్, బెల్లాట్రిక్స్ ఏరోస్పేస్ దిగాంతర తదితర స్పేస్ రంగంలో పని చేస్తున్న 20 స్టార్టప్‌ల వ్యవస్థాపకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

NSD

**EVE. AMIT SHAH:**

పశ్చిమ బెంగాల్‌లోని సిలిగురిలో ఉన్న సశస్త్ర సీమా బల్ (SSB) ప్రధాన కార్యాలయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు అనేక ప్రాజెక్టులను ప్రారంభించి, శంకుస్థాపనలు చేశారు. అనంతరం జవాన్లనుద్దేశించి ప్రసంగిస్తూ... గతంలో ఎస్ఎస్‌బీ కార్యక్రమాలకు మాజీ ముఖ్యమంత్రులను ఆహ్వానించినప్పటికీ వారు హాజరుకావడానికి ఇష్టపడలేదని గుర్తుచేశారు. సువేందు అధికారి ముఖ్యమంత్రి అయినప్పటి నుండి సరిహద్దు భద్రత కోసం పూర్తి సహకారం లభిస్తోందని, అమిత్ షా చెప్పారు. సశస్త్ర సీమా బల్ అవసరమైన 29 ఎకరాల అవసరమైన భూమిని కూడా అప్పగిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

బైట్ ... అమిత్ షా, కేంద్ర హోం మంత్రి

పశ్చిమ బెంగాల్‌లో అక్రమ చొరబాట్లను అరికట్టాలని మమతా బెనర్జీని పదేపదే కోరినప్పటికీ, ఇచ్చిన హామీల మేరకు భూమిని కేటాయించలేదని అమిత్ షా ఆరోపించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి సరిహద్దు భద్రతకు బాధ్యత వహించే సిబ్బంది సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని హోం మంత్రి చెప్పారు.

NSD

**MEA-BRIEFING:**

మన దేశం విదేశీ సముద్రయాన కార్మికుల సంక్షేమం భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తుందని ప్రభుత్వం ఈరోజు పునరుద్ఘాటించింది. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడిన విదేశీ వ్యవహారాల

మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్, పశ్చిమాసియాలో జరుగుతున్న పరిణామాలను భారత్ నిశితంగా గమనిస్తూనే ఉందని చెప్పారు. రెండు విదేశీ నౌకలకు సంబంధించిన సంఘటన గురించి ప్రస్తావిస్తూ... సముద్రయాన సిబ్బంది అందరూ సురక్షితంగా ఉన్నారని, వారి భద్రతను నిర్ధారించడానికి ప్రభుత్వం సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతోందని రణధీర్ జైస్వాల్ చెప్పారు.

బైట్ ... రణధీర్ జైస్వాల్, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి

NSD

**NCSK-FOUNDATION DAY:**

సఫాయి కర్మచారీ జాతీయ కమిషన్ (**NCSK**) తన 32వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం న్యూఢిల్లీలో నిర్వహించనుంది. ఈ కార్యక్రమంలో న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్, సామాజిక న్యాయ సాధికారత శాఖ రాష్ట్ర మంత్రి రాందాస్ అథవాలే పాల్గొననున్నారు. ఎన్‌సీఎస్‌కే ఉపాధ్యక్షుడు హర్దీప్ సింగ్ గిల్ మాట్లాడుతూ, ఈ కార్యక్రమం సఫాయి కర్మచారుల గౌరవం సంక్షేమం, ప్రమాదకరమైన మాన్యువల్ స్కావెంజింగ్ లేదా శుభ్రపరిచే విధానాన్ని నిర్మూలించడం, యంత్రాల ద్వారా పారిశుధ్యాన్ని ప్రోత్సహించడం, పునరావాసం, సామాజిక భద్రత సంక్షేమ కార్యక్రమాల అమలుపై ప్రధానంగా దృష్టి పెడుతుందని తెలిపారు. ఈ వేడుకల సందర్భంగా కమిషన్ అన్ని భాగస్వాముల కోసం ఎన్‌సీఎస్‌కే మిస్డ్-కాల్ సౌకర్యం నంబర్‌ను విడుదల చేస్తుంది. దీని ద్వారా కాల్ చేసిన వారితో కమిషన్ నిరంతరం సంప్రదింపులు జరపడానికి, వారి ఫిర్యాదులు, సమస్యలు విజ్ఞప్తులను నిర్దిష్ట కాలపరిమితిలో నమోదు చేయడానికి వీలవుతుంది.

NSD

**NADDA INFLUENZA MEET:**

దేశంలో, ముఖ్యంగా దేశ రాజధానిలో H1N1 ఇన్‌ఫ్లుయెంజా ప్రస్తుత పరిస్థితినీ  సన్నద్ధతను కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి జె.పి. నడ్డా ఈరోజు సమీక్షించారు. జాతీయ నిఘా ఎపిడెమిలాజికల్ పరిస్థితి, ఐఎల్ఐ (ILI) సారి (SARI) ట్రెండ్‌లు, పరీక్షలు లాబరేటరీల

పర్యవేక్షణ అలాగే  కాలానుగుణ ఇన్‌ఫ్లుయెంజా కేసులను చికిత్సకు, నియంత్రణకు ఆరోగ్య సంరక్షణ సౌకర్యాల సన్నద్ధత, మొదలైన విషయాలను నడ్డా సమీక్షించినట్లు ఆరోగ్య కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ తెలిపింది. సమావేశంలో, ఇన్‌ఫ్లుయెంజా వ్యాప్తిని నిశితంగా పర్యవేక్షిస్తూ, నిరంతర అప్రమత్తత, పటిష్టమైన నిఘా ముందుస్తు సన్నద్ధత అవసరాన్ని నడ్డా చెప్పారు. శ్వాసకోశ పరిశుభ్రతతో పాటు  చేతుల పరిశుభ్రతతో పాటు ప్రజల్లో అవగాహన, నివారణ ఆరోగ్య పద్ధతుల ప్రాముఖ్యతను కూడా ఆయన చెప్పారు. ఊపిరిలో తీవ్రమైన ఇబ్బంది, లేదా ఇతర లక్షణాలు ఉన్నవారు  వెంటనే వైద్య సలహా తీసుకోవాలని ఆయన సూచించారు.

NSD

**JITENDRA – HEALTHCARE:**

సాంకేతిక పురోగతులు అందరికీ అందుబాటులో ఉండేలాగ, సరసమైన ధరల్లో అత్యుత్తమ నాణ్యతతో ఉండేలా చూసుకుంటూనే ఆరోగ్య రంగాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు మన దేశానికి ఒక అద్భుతమైన అవకాశం లభించిందని శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ అన్నారు. 18వ సీఐఐ గ్లోబల్ మెడ్‌టెక్ సమ్మిట్‌ను ఉద్దేశించి వర్చువల్ విధానంలో ప్రసంగించారు. ప్రస్తుతం సుమారు 12 బిలియన్ అమెరికన్ డాలర్ల విలువైన భారత వైద్య సాంకేతిక రంగం, 2030 నాటికి 20 బిలియన్ అమెరికన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా  అని తెలిపారు . ప్రపంచ ఆరోగ్య మార్కెట్ల కోసం సాంకేతికతలను రూపకల్పన చేయడం, అభివృద్ధి చేయడం, తయారీ చేయడం ఎగుమతి చేయడమే దేశం లక్ష్యంగా ఉండాలని ఆయన తెలియజేశారు. పరిశోధనలు కేవలం ప్రయోగశాలలకే పరిమితం కాకుండా నిజ జీవిత ఆరోగ్య సవాళ్లకు స్పష్టమైన పరిష్కారాలుగా మారాలని ఆయన చెప్పారు.

NSD

**SOWCAR JANAKI PASSES AWAY**

ప్రముఖ చలనచిత్ర నటి షావుకారు జానకి ( 94) ఈరోజు చెన్నైలో తుదిశ్వాస విడిచారు. 1931లో రాజమండ్రిలో జన్మించిన శంకరమంచి జానకి, 'షావుకారు' చిత్రంతో

వెండితెరకు పరిచయమై 'షావుకారు జానకి'గా విశేష ఖ్యాతిని సంపాదించారు. తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో దాదాపు 400కు పైగా చిత్రాల్లో నటించిన ఆమె, ఇటీవలి కాలం వరకు కూడా తన నటనా జీవితాన్ని ఎంతో చురుగ్గా కొనసాగించారు. చలనచిత్రంలోకి రాకముందు రేడియో కళాకారిణిగా రాణించిన జానకి, రంగస్థల ప్రదర్శనల్లోనూ సుమారు 3 వేలకు పైగా ప్రదర్శనలిచ్చారు. 'రోజులు మారాయి' 'కన్యాశుల్కం' 'జయం మనదే' 'పాండురంగ మహత్యం' 'డాక్టర్ చక్రవర్తి', 'అక్క చెల్లెలు' 'బడిపంతులు' 'తాయారమ్మ బంగారయ్య' 'సంసారం ఒక చదరంగం' ఆమె నటించిన చిత్రాల్లో ప్రసిద్ధమైనవి. తమిళనాడు ప్రభుత్వ 'కళైమామణి' అవార్డు, ఫిల్మ్‌ఫేర్ జీవన సాఫల్య పురస్కారం, మహానటి సావిత్రి పురస్కారంతో పాటు అరిజోనా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. భారతీయ చలనచిత్ర రంగానికి ఆమె అందించిన సేవలను గుర్తించి ప్రభుత్వం ప్రతిష్టాత్మక 'పద్మశ్రీ' పురస్కారంతో సత్కరించింది. ఆమె మృతిపట్ల పలువురు సినీ ప్రముఖులు, రాజకీయ నాయకులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

NSD

**BALOCHISTAN-PROTESTS:**

బలూచిస్థాన్‌లోని సురాబ్ జిల్లాలో పాకిస్థాన్ వాయుసేన జరిపిన వైమానిక దాడిని ఖండిస్తూ బలూచ్ నేషనల్ మూవ్‌మెంట్ నెదర్లాండ్స్‌లో ఒక నిరసన ప్రదర్శన ర్యాలీని నిర్వహించింది. ఈ దాడిలో మహిళలు, పిల్లలతో సహా 30 మందికి పైగా పౌరులు మరణించినట్లు సమాచారం. ఆమ్‌స్టర్డామ్‌లో జరిగిన ర్యాలీని ఉద్దేశించి మాట్లాడిన బీఎన్ఎం కార్యకర్తలు, సురాబ్ దాడిని తీవ్రమైన మానవతా విషాదంగా అభివర్ణించారు. బలూచిస్థాన్ వ్యాప్తంగా పౌరుల ప్రాణాలకు ముప్పు పెరుగుతున్నప్పటికీ అంతర్జాతీయ సమాజం మౌనం వహించడాన్ని వారు విమర్శించారు. సురాబ్‌లో జరిగిన బాంబు దాడిపై తక్షణమే స్పందించి, బాధ్యులను చట్టం ముందు నిలబెట్టాలనియాద యునైటెడ్ నేషన్స్ , యూరోపియన్ యూనియన్ ప్రపంచ మానవ హక్కుల సంస్థలను నిరసనకారులు కోరారు.

NSD

**EVE. BWF WC- DAY 5:**

బీడబ్ల్యూఎఫ్ బ్యాడ్మింటన్ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లో భారతదేశానికి చెందిన ట్రిసా జాలీ గాయత్రి గోపీచంద్ మహిళల డబుల్స్ సెమీఫైనల్స్‌లోకి దూసుకెళ్లి, ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో దేశానికి ఒక పతకం ఖాయం చేశారు. సరిగ్గా 15 ఏళ్ల క్రితం లండన్‌లో జరిగిన ఛాంపియన్‌షిప్‌లో జ్వాలా గుత్తా, అశ్విని పొన్నప్ప కాంస్య పతకం సాధించారు. పురుషుల డబుల్స్ జోడీ సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి, చిరాగ్ శెట్టి చైనాకు చెందిన మూడో సీడ్ జోడీ లియాంగ్ వీ కెంగ్ వాంగ్ చాంగ్‌తో తలపడనున్నారు.

NSD

**SANJIO EP-I 21-08-2026**
**PM-CEO MEETING**

Prime Minister Narendra Modi today interacted with Chief executive officers (CEOs) and Founders of twenty Space Startups in New Delhi. During the interaction, the Prime Minister called for wider applications of Space Technology to improve lives of people. Mr Modi noted that the country's Space Sector can become a magnet for global talent, companies and investment and suggested creating an ecosystem and an environment where, when the world thinks of space, it looks towards India. Emphasizing greater collaboration between space industry and other social development sectors, the Prime Minister encouraged greater collaboration with Atal Tinkering Labs to nurture curiosity and interest among young minds for Space. Mr Modi also congratulated the leaders of the space sector for showing courage and taking the lead in a new area. He said that the confidence shown by the sector has strengthened the vision with which the space sector was opened to private participation.

During the meeting, the CEOs appreciated the decision of opening Space Sector to private participation created saying it created multiple new opportunities. They underlined the rapid progress being made by the Country's private space industry and shared their vision for the sector's future. They also highlighted the strong support from the government and collaboration within the industry, noting that their teams are highly motivated and working with determination to achieve ambitious goals in the space sector.

Founders of twenty startups working in space sector including Skyroot Aerospace, Agnikul Cosmos, Pixxel, Dhruva Space, GalaxEye, PierSight, Bellatrix Aerospace, and Digantara, among others participated in the meeting.

Sharing a social media post, Mr Modi expressed happiness meeting the young entrepreneurs and innovators who have shown remarkable courage by entering a new and demanding domain. Mr Modi said that they have taken risks, trusted the reform process and remained consistent in their efforts and due to their hard work, the country has achieved a lot in the space sector in the last few years. He also urged the StartUps to think about how space technology can contribute immensely to agriculture, livestock management, dairy, environment and many other areas that touch everyday lives. Further, the Prime Minister assured the space StartUps that Government will continue to stand with them as they build India's capabilities for the future. He noted that India can offer the world a strong, innovative and commercially viable model in the space sector.

**<<<>>> PRIYA/ANKIT/1537**

**SANJIO:: KAMINI EP-I 21.08.2026**
**EVE. AMIT SHAH**

Union Home Minister Amit Shah inaugurated and laid the foundation stones for several projects at the headquarters of the Sashastra Seema Bal (SSB) in Siliguri, West Bengal today. Addressing the jawans following the ceremony, Shah noted that former chief ministers were invited to previous SSB events but chose not to attend. He stated that since Suvendu Adhikari became Chief Minister, full cooperation is being provided for border security, adding that tasks are being resolved via phone calls even before formal paperwork arrives, and the remaining 29 acres of required land are also being handed over. Shah mentioned that extensive discussions had taken place regarding issues in West Bengal, alleging that despite repeated requests to Mamata Banerjee to curb infiltration, land was not provided despite promises. He expressed his gratitude to the people of Bengal.

On this occasion, foundation stones were laid for several SSB camps, encompassing works worth approximately Rs 179 crore. The Home Minister stated that since the BJP government came to power at the Centre, the welfare of personnel responsible for border security has been given utmost priority. He highlighted that the SSB is performing the challenging task of

guarding open borders with countries like Nepal and Bhutan, calling it one of the toughest duties. Furthermore, he mentioned that understanding the importance of the Siliguri Corridor, the Central Government has stepped up surveillance in the region. Shah reiterated that while Mamata Banerjee did not provide the land required to enhance security there, Suvendu Adhikari provided it.

**<><><>KALYAN LAHA/KOLKATA/MAIL/1523 HRS**

**SANJIO EP-I 21.08.2026**

**MEA-BRIEFING**

Government today reiterated that the welfare and security of Indian seafarers community is of high priority for India. Briefing the media in New Delhi, Spokesperson of the Ministry of External Affairs Randhir Jaiswal said that India continues to closely follow developments in West Asia.

Talking about an incident involving two foreign-flagged vessel, Mr Jaiswal said all 22 seafarers are safe, and the Government is in touch with the relevant officials regarding this matter to ensure their safety and well-being.

**[S/B- RANDHIR JAISWAL]**

On Army Chief General Dhiraj Seth’s Nepal visit, the Spokesperson said that during his visit the Army Chief was conferred the rank of Honorary General. He noted that this reflects the longstanding friendship between the two countries and their armed forces.

On the visit of MEA Secretary Sripriya Ranganathan to Palestine, the MEA Spokesperson said that during her visit she conveyed India's commitment to be a strong development partner for Palestine. He added that the Secretary also handed over a consignment of life-saving medicines to the Palestinian government for the people of Palestine for their health needs.

**[S/B- RANDHIR JAISWAL]**

**<<<>>> PRIYA/DIPENDRA/1654**

**SANJIO EP-I 21.08.2026**

**NCSK-FOUNDATION DAY**

The National Commission for Safai Karamcharis (NCSK) will celebrate its 32nd Foundation Day in New Delhi on Sunday. Law and Justice Minister, Arjun Ram Meghwal and Minister of State for Social Justice and Empowerment Ramdas Athawale will participate in the event.

Vice Chairperson of NCSK, Hardeep Singh Gill said that the programme will focus on the dignity and welfare of Safai Karamcharis, elimination of hazardous manual scavenging or cleaning, promotion of mechanized sanitation, rehabilitation and social security and implementation of welfare initiatives. During the event the Commission will release NCSK Missed-Call Facility Number for all the stakeholders. This will enable the Commission to follow up with callers and register their grievances, issues and representations in a time-bound manner. He said that the day-long event will be attended by around nine hundred Safai Karamcharis, Urban Local Bodies, Public Sector Organizations, civil society organizations and other stakeholders working for the welfare of Safai Karamcharis.

**<><>SAUMYA/BHANU/1700**

**SANJIO EP-I 21.08.2026**

**NADDA INFLUENZA MEET**

Health and Family Welfare Minister JP Nadda today reviewed the prevailing situation and preparedness for H1N1 Influenza in the country with particular focus on the National Capital. The Health and Family Welfare Ministry informed that the Mr Nadda reviewed the national surveillance and epidemiological situation, ILI and SARI trends, testing and laboratory surveillance, and preparedness of healthcare facilities to manage seasonal influenza cases. During the meeting, Mr Nadda emphasised the need for continued vigilance, robust surveillance and proactive preparedness, with close monitoring of influenza trends. He also emphasised public awareness and preventive health practices, including respiratory hygiene and hand hygiene, and advised individuals with persistent or severe respiratory symptoms, breathing difficulty or other warning signs to seek medical advice promptly.

The Union Health Minister reiterated that the situation is being closely and continuously monitored. The Ministry also informed that it is

continuing to coordinate with States/UTs, hospitals, laboratories and other stakeholders to ensure effective surveillance, early detection, timely clinical management and proactive preparedness for seasonal influenza, including H1N1.

**<><>BHANU/1537**

**NEELAM EP-I 21.08.2026**

**JITENDRA - HEALTHCARE**

Union Minister of State for Science and Technology Dr Jitendra Singh today said that India has a unique opportunity to advance healthcare while ensuring that technological breakthroughs remain accessible, affordable and of high quality. Addressing the 18th CII Global MedTech Summit virtually, Dr Singh said India's medical technology sector, currently estimated at around 12 billion US dollars, is projected to reach 20 billion US dollars by 2030. He stressed that the country's ambition should be to design, develop, manufacture and export technologies for global healthcare markets. Dr Singh underlined the need to strengthen collaboration between science, industry, healthcare institutions and the market, saying research should not remain confined to laboratories but translate into tangible solutions for real-world healthcare challenges.

(**BYTE - Jitendra Singh)**

The Minister said the government's Research, Development and Innovation scheme, with a corpus of one lakh crore rupees, is aimed at encouraging greater private-sector participation in high-impact research and innovation. He also highlighted the government's efforts to strengthen domestic medical device manufacturing through the Production Linked Incentive scheme and medical device parks. He said cumulative sales under the medical device PLI scheme had reached approximately 12 thousand 344 crore rupees by September 2025, including exports worth around 5 thousand 869 crore rupees.

**<><>ISHANI/DIPENDRA/1417**

**SANJIO:: KAMINI DP-I 21.08.2026**

**SOWCAR JANAKI PASSES AWAY**

Legendary actress Sowcar Janaki passed away in Chennai. The 94 year old actor Sankaramanchi Janaki, widely known as Sowcar Janaki breathed her last due to age related illness at a private hospital today. Sowcar Janaki is well known in South Indian films with an outstanding

number of nearly 400 films. A recipient of Padma Shri, she has also bagged Filmfare Lifetime Achievement Award, two Nandi Awards and a kalaimamani Award; she started her career in films in 1950.

**<><><>Joy/Chennai/MAIL/1459 HRS**

**SANJIO EP-II 21-08-2026**

**BALOCHISTAN-PROTESTS**

The Baloch National Movement (BNM) organised a protest demonstration and rally in the Netherlands condemning the recent airstrikes by the Pakistan air force in Balochistan's Surab district that reportedly killed more than 30 civilians, including women and children. Addressing the rally in Amsterdam, the BNM activists described the Surab attack as a severe humanitarian tragedy and criticised the international community's silence over what they described as the growing threats to civilian lives across Balochistan. They stressed that human rights conditions in the province have been deteriorating rapidly. The demonstrators urged the United Nations, the European Union, and global human rights organizations to take immediate notice of the bombardment in Surab and bring those responsible to justice. The incident took place in the early hours of August 12 when the Pakistani air force carried out indiscriminate bombardment in residential areas in the Gidar area of Surab, killing civilians and causing significant damage to properties. Earlier this week, the President of the Baloch American Congress, Tara Chand, wrote to US President Donald Trump seeking urgent intervention over Pakistani military airstrikes in Surab.

<><>**<> PARAS/IANS/1626**

**SANJIO EP-I 21.08.2026**

**EVE. BWF WC- DAY 5**

In the BWF Badminton World Championships, India's Treesa Jolly and Gayatri Gopichand have stormed into the women's doubles semifinals and assured the country of a coveted medal at the prestigious championship. They upset the fourth seeds, Jia Yi Fan and Zhang Shu Xian of China 16-21, 21-15, 21-13, at the Indira Gandhi Indoor Stadium in New Delhi. Treesa-Gayatri will take on top seeds Liu Sheng Shu and Tan Ning in the semifinal on Saturday.

With this victory, Treesa and Gayatri became only the second Indian women's doubles combination to win a World Championships medal. Jwala Gutta and Ashwini Ponnappa were the first Indian combination to achieve

this feat when they clinched the bronze in London 15 years ago. The Indian duo's triumph has also extended India's remarkable streak of winning at least one medal at the World Championships every year since 2011.

Meanwhile the men's doubles pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty will lock horns with third seeds Liang Wei Keng and Wang Chang of China. Earlier yesterday, the duo defeated Junaidi Arif and Roy King Yap of Malaysia in the pre-quarterfinals 21-23, 21-19, 21-17 in a nail-biting encounter.

**<><><> VISHNU/BHANU/1655**